# మిథ్యామనసా

మైనంపాటి భాస్కర్

## 'ఒకే ఒక్కడు'

అబ్బ! వెతగ్గా వెతగ్గా 'ఒకే ఒక్కడు' కనబడ్డాడండీ! ఎవరూ? అతనే...మా అశోక్. ఇన్నాళ్ళనుంచీ నేను వెదుకుతున్న మనిషి, మా అశోకే అని తెలిసిన తర్వాత 'చంకలో బిడ్డను పెట్టుకుని ఊరంతా వెదికినట్లు' అన్న సామెత గుర్తొచ్చింది. నవ్వొచ్చింది.

ఇంతకీ నా అన్వేషణ దేని గురించీ?

చెబుతాను. ఈలోగా అశోక్ గురించి మూడు ముక్కలు చెప్పనివ్వండి. ఈ ఆర్టికలొకి పెట్టిన 'ఒకే ఒక్కడు' టైటిల్ చదవగానే మరేదో సినిమా టైటిలు గుర్తొస్తోందా? కానీ ఇది నేను ప్రయత్నపూర్వకంగా పెట్టిన పేరు కాదు. అశోక్‌ని తలచుకోగానే నాకు సినిమాలే గుర్తొస్తాయి. అతను సినిమాలమీద అథారిటీ! నిజం చెప్పాలంటే అతని సలహామీదే అప్పట్లో ముత్యాలముగ్గు సినిమా చూశాను నేను. అతను చెప్పడంవల్లే నేను 'అంతులేని కథ' చూశాను కూడా. ముత్యాలముగ్గు సినిమా నాలో ఉన్న చిన్నసైజు చిత్రకారుడిని బయటకు లాగగా, అంతులేని కథ నాలో వున్న ఛోటామోటా రచయితని బయటకు తీసుకువచ్చింది. అంటే ఆ సినిమాలు నన్ను అంతగా ఇన్స్పయిర్ చేసి మనం కూడా కళారంగంలో ఏదైనా చెయ్యాలి అన్న స్ఫూర్తిని కలిగించాయన్నమాట. సినిమా అనేది ఎంతో గొప్ప పవర్‌ఫుల్ మీడియా అనీ, సినిమాలని చూసిన జనం అటు బాగుపడడానికి అవకాశం, ఇటు చెడిపోవడానికి ఆస్కారం- రెండూ ఉన్నాయని చెప్పడానికే ఇంత సొంత గోల రాయాల్సి వచ్చింది. ఆ మాటకి వస్తే ఏ కళారూపానికయినా కూడా మనిషిని మార్చే శక్తి వుంటుంది. సినిమాకి అది ఎక్కువ. టీవీకి మరీ ఎక్కువ. అలనాడు ముమ్మడివరం బాలయోగిగారు 'భక్తపోతన' సినిమా చూసి పూర్తిగా భక్తి మార్గంలోకి వెళ్ళిపోయి తపస్సు మొదలుపెట్టారని అంటారుకదా! అట్లాగే సినిమాలు చూసి హత్యలూ, రేపులూ చేసినవాళ్ళు కూడా ఉన్నారు.

ఎలాగూ భక్తపోతనా, బాలయోగిగారూ అంటూ ఆధ్యాత్మిక పరమైన ఆలోచనలు వస్తున్నాయికదా! వాటినే రీల్ లైఫ్‌కీ, రియల్ లైఫ్‌కీ కూడా అన్వయించి చూద్దాం. ప్రతి సినిమాకీ చివర్లో ...భం కార్డు తప్ప...ప్తే ప్రతి జీవితానికీ కూడా చివర్లో 'ది ...ండ్' ఉండక తప్పదు. జీవితంలో ...ంటర్వెల్ అంటే సగ భాగం దాటేసి ...మాక్స్‌కేసి సాగిపోతున్న నాలాంటి ...ళ్ళకి కాస్త ఆగి, ఫ్లాష్‌బ్యాక్ గుర్తు ...చ్చుకోవడం తప్పదేమో!

అట్లా కథకుడిని అయ్యానా, ఆ ...ర్వాత ఎన్నో కథలూ, ఎన్నెన్నో నవ...లూ, కొన్ని సినిమాలూ, ఆశలు, ఆశ...మాలూ, ఆరాటాల్లు, పోరాటాలు గబ...బా రీళ్ళు తిరిగిపోయిన జీవితం.

జీవితం తాలూకు బొమ్మా బొరుసూ ...ండూ చూసేసాక ఇంక కోరికలంటూ ...మీ మిగలని పరిస్థితి వచ్చేసాక నాలాం...వాడికి అదోరకమైన వైరాగ్యం కలగడం ...హజం. అది నిస్పృహలో నుంచి ...చ్చిన వైరాగ్యం కాదు. నిర్లిప్తతలో ...ుంచి వచ్చిన ఆరోగ్యకరమైన వైరాగ్యం. 'కోరికలన్నీ తీరాక' అని అన్నానా...ఇక్కడ కొంత విశ్లేషణ అవ...రం. ఆ కోరికలనేవి మూడు రకాలుగా వుంటాయి. కొన్ని కోరికలు తీరతాయి. కొన్ని కోరికలు తీరేవి కావని కాలక్రమేణా మనకు తెలిసివస్తుంది. మరి కొన్ని కోరికలని మనమే చంపేసుకుంటాం. మొత్తానికి కోరికలంటూ లేని మానసిక స్థితి వస్తే మహదానందంగా ఉంటుంది. నిజం!

అప్పుడు మనం ఇంక ఈ జీవితపు పరుగుపందెంలో నుంచి పక్కకి వచ్చేసామని అర్థమైనప్పుడు మనకింక దేనిమీదా వ్యామోహంలేదని గమనానికొచ్చినప్పుడు ఎంత రిలీఫో చెప్పలేం. ఈ ఆస్తిపాస్తులూ, ధన కనక వస్తువాహనాలూ...ఇవన్నీ సుఖాన్నే తప్ప సంతోషాన్ని ఇవ్వలేవని గ్రహిస్తాం. సుఖానికీ, సంతోషానికీ చాలా తేడా వుంది. అది అర్థం కావడానికి చాలామందికి ఒక జీవితకాలం కూడా సరిపోదు. జీవితం వ్యర్థమైపోతుంది.

సరే- ఎలాగూ వేదాంతం వంటబట్టింది కాబట్టి కొన్ని ఆధ్యాత్మిక గ్రంధాలూ, కొందరు యోగుల ఆత్మకథలూ వగైరాలని చదవడం మొదలుపెట్టాను. అవి చదివాక తెలిసింది నిజమైన యోగులు తక్కువ. మనకు కనబడే వాళ్ళలో భోగులే ఎక్కువ. సర్వసంగపరిత్యాగులయిన సాధువులకోసం, సన్యాసులకోసం అన్వేషించడం అనేది గడ్డిమేటలో గుండుసూదికోసం వెదకడం వంటిదే!

సన్యాసులనగానే కాషాయగుడ్డలు కట్టుకుని, కమండలం పట్టుకుని తిరిగే వాళ్ళే గుర్తుకు రావచ్చును మనలో చాలా మందికి. సన్యాసులంటే ఏ బాదరబందీ లేకుండా 'అలగ్ నిరంజన్' అంటూ తిరిగేస్తూ ఉండడమేనని అనుకుంటారు. 'సన్యాసీ సుఖీ' అన్న సామెత కూడా ఇలా పుట్టుకొచ్చిందే కావచ్చును.

కానీ సన్యాస జీవితం గురించి కొన్ని విషయాలూ, విశేషాలూ తెలిసాయి ఈమధ్యన. నారద పరివ్రాజకోపనిషత్ చెప్పేదాని ప్రకారం సన్యాసం అంటే అది అల్లాటప్పా వ్యవహారం కానేకాదుట. సన్యాసులు కుటీచక, బహూదక, హంస, పరమహంస, తురీయాతీత, అవధూతలని ఆరు రకాలుగా ఉంటారుట. మొదటి మూడురకాల సన్యాసులకీ మహావాక్యాన్ని ఉపదేశించడానికి అర్హత ఉండదుట. చివరి మూడురకాల సన్యాసులే అసలైన వాళ్ళుట. వాళ్ళు సర్వసంగ పరిత్యాగులుగా ఉండాలిట. ఇంద్రియాలని జయించి ఉండాలిట. తనకు ఒక పేరు అంటూ ఉండకూడదుట. విగ్రహంగానీ, ఫోటోగానీ ఉండకూడదట. దిగంబరంగా తిరుగుతూ ఉండాలిట. మహా అయితే గోచీగుడ్డ ఉంటే ఉండవచ్చునట. అడవుల్లో, నదీ తీరాల్లో మాత్రమే తిరుగుతూ ఉండాలిట. తిన్నచోట పడుకోకూడదుట. పడుకున్నచోట తినకూడదట. విస్తరాకు లేకుండా, పాత్రలు లేకుండా భోజనం చెయ్యాలిట. అంటే రెండు చేతులనీ పాత్రలాగా వేసుకుని, ఆవులాగా ఒంగి నోటితో తినాలిట. రాజులని పూజించే వాళ్ళ ఇంటికి భిక్ష కోసం పోకూడదుట. అసలు భిక్ష అడగకూడదట. అడగకుండానే పెట్టినదే తినాలిట. యజ్ఞయాగాది క్రతువులూ, విగ్రహ ప్రతిష్ఠలూ, పూజా పునస్కారాలూ చేయడం, చేయించడం కూడదట. బ్యాంకు అక్కౌంటు ఉండకూడదుట. బంగారు, వెండి సింహాసనాలు ఎక్కకూడదట. వాహనాల్లో తిరగకూడదట. పాదపూజలు పనికిరావుట. సిటీకేకాక పబ్లిసిటీకి కూడా దూరంగా ఉండాలిట. నమస్కారం చేయకూడదట. చేయించుకోకూడదట. గొప్ప శిష్యులున్నారని గొప్పలు చెప్పుకోకూడదుట.

సూపర్ సన్యాసులూ, మహాభోగులైన యోగులూ (సన్యాసాన్ని త్యజించి సంసారంలోకి వచ్చిన ఎన్టీఆర్ మరీ ఎక్స్‌ట్రా స్పెషల్ రకం!) జెట్ విమానాలూ, అమెరికాలో ఆశ్రమాలూ, ఎయిర్ కండిషన్ గుహల్లో ఫారిన్ శిష్యులకి శిక్షణ...ఇట్లాంటి చేష్టలన్నీ చూస్తుంటే మోడరన్ సన్యాసి అంటే సర్వసంగ పరిత్యాగి కాడు- సర్వం తనకే కావాలనుకునే సెల్ఫిష్ పర్సన్ అనే కొత్త అర్థం స్థిరపడే డేంజరు ఉందేమో కదా!

అట్లాంటప్పుడు మా అశోక్ 'నాకు ఉన్నది చాలు. నాకింక ఏమీ అక్కర్లేదు. ఒకవేళ ఇంకా ఏదైనా వచ్చినా అది ఎవరికైనా ఇచ్చేస్తాను తప్ప నాకు అవసరం లేదు' అని చాలా ధృడంగా చెప్పాడంటే అది ఎంత చల్లటి మాట! అలా చెప్పగలిగిన మానసిక స్థితి రావడం ఎంతో గొప్ప కదా! అలా చెప్పగలిగిన 'ఒకే ఒక్కడు' కనబడినందుకు ఆనందం కలిగింది. అతన్ని ఆ రోజున ఇంకో కొత్త కోణంలో నుంచి చూడగలిగాను.

మొత్తానికి నా అన్వేషణ ఒక దార్లో పడింది. ''ఇంక చాలు'' అనుకోవడం ఈ సోకాల్డ్ సన్యాసులకి సాధ్యం అవుతుందో కాదోగానీ ఒక అశోకూ, ఒక మీరూ, ఒక నేనూ...ఇలా మనలాంటి మామూలు మనుషులమే అది సాధించగలమేమో! అవునంటారా?

★